

# టుడే వినోదం

## ఎన్టీఆర్ - హృతిక్ ఒకవైపు, రజనీ - నాగ్ మరోవైపు. వార్ 2 వర్సెస్ కూలి




యంగ్ స్టార్ హీరోస్ హృతిక్ రోషన్ జూనియర్ యన్టీఆర్ నటించిన 'వార్ 2' ) ఓ వైపు, మరోవైపు సీనియర్ స్టార్స్ రజనీకాంత్ నాగార్జున అభినయించిన 'కూలి' జనాన్ని అలరించడానికి ముస్తాబయ్యాయి. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా మూవీస్ కావడం విశేషం!. రెండు చిత్రాలు ఆగస్టు 14న దేశవ్యాప్తంగా విడుదలకు సిద్ధమయ్యాయి. వీటిలో 'వార్ 2' ఒరిజినల్ హిందీ కాగా, 'కూలి' తమిళ చిత్రం. రెండు సినిమాలు దక్షిణాది నాలుగు భాషల్లోనూ, హిందీలోనూ విడుదలవుతున్నాయి. రెండు సినిమాలకు క్రేజ్ నెలకొంది. దాంతో దేశవ్యాప్తంగా థియేటర్ల పట్టడం మేకర్స్ కు ఛాలెంజ్ గా మారింది. 'వార్ 2' మూవీ నిర్మించిన యశ్ రాజ్ ఫిలిమ్స్ వారికి ఉత్తరాదినే కాకుండా, దక్షిణాదిన సైతం పట్టుంది. దాంతో దేశంలోని 30కి పైగా ఉన్న ఐమాక్స్ స్క్రీన్స్ ను రెండు వారాల పాటు తమ 'వార్ 2' కోసం రిజర్వ్ చేసుకున్నారని టాక్. దీని కోసం యశ్ రాజ్ ఫిలిమ్స్ సంస్థ ఓ ప్రత్యేక ఒప్పందం కూడా చేయించుకుందని విశేషంగా వినిపిస్తోంది. ఇక తెలుగునాట యన్టీఆర్ కారణంగా 'వార్ 2'కే ఎక్కువ థియేటర్లు దొరికే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. 'కూలి' విషయానికి వస్తే ఈ చిత్రాన్ని నిర్మించిన సన్ పిక్చర్స్ సంస్థకు దక్షిణాదిన మంచి పట్టుంది. వారు కూడా క్రేజ్ ఉన్న థియేటర్లను 'కూలి' కోసం పట్టేసినట్టు సమాచారం. ఇక్కడే కాదు అబ్రాడ్ లోనూ ఈ రెండు సినిమాలపై ఆసక్తి నెలకొంది. 'వార్ 2'లో యన్టీఆర్ నటించడం పెద్ద ప్లస్ పాయింట్ కాగా, 'కూలి'లో రజనీకాంత్ తో కలసి నాగార్జున నటించడం కూడా ఆ సినిమాకు క్రేజ్ ను పెంచింది. ఇక నిర్మాణ సంస్థల విషయానికి వస్తే 'యశ్ రాజ్ ఫిలివ్స్'ది పై చేయిగా సాగుతోంది. ఎందుకంటే వీరికి దేశంలోనే కాదు విదేశాల్లోనూ తమ సినిమాలను విడుదల చేయడంలో ఎంతో అనుభవం ఉంది. 'కూలి' సినిమాకు దర్శకుడు లోకేశ్ కనగరాజ్ పెద్ద అసెట్. ఇప్పటి దాకా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రాలన్నీ జనాన్ని విశేషంగా అలరించాయి.

## కథలో భిన్న కోణాలుంటాయి



తమ్ముడు' సినిమాలో కుటుంబ భావోద్వేగాలు, భిన్న కోణాలు ఉంటాయి. ట్రైలర్‌లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం' అని అన్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు. నితిన్ హీరోగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'తమ్ముడు'. దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. ఈ శుక్రవారం థియేటర్లలో విడుదలవుతున్న సందర్భంగా శ్రీరామ్ వేణు మీడియాతో మాట్లాడుతూ 'ఈ చిత్రానికి సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దనుకున్నాం. సినిమాలో హీరోతోపాటు ఐదుగురు మహిళా క్యారెక్టర్లు బలంగా ఉంటాయి. 'విక్రమ్'లో కమల్ హాసన్ పాత్ర కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా ఈ చిత్రంలోనూ ఉంటుంది. ఆర్చరీని కథలో చేర్చాలని చాలా సార్లు అనుకున్నాం. 'తమ్ముడు'లో కుదిరింది. ఆర్చరీ ట్రైనర్‌తో నితిన్‌కు 15 రోజులు శిక్షణ ఇప్పించాం. కథలో ప్రధానంగా బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ఉన్నా అనేక కోణాల్లో మూవీ సాగుతుంది. 'కాంతారా' చూశాక సప్తమి గౌడ మా మూవీలోని క్యారెక్టర్‌కు బాగుంటుందని అనిపించి తీసుకున్నాం. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూర్తితో 'తమ్ముడు' కథను సిద్ధం చేసుకున్నా. కథ విని దిల్‌రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా నిర్మించారు. ఈ కథకు సరిపోయే హీరో కోసం వెతికాం. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. లయ పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్‌కి కథ చెప్పాం. ఆమెకు కథ, క్యారెక్టర్ నచ్చింది. కానీ ఆమె వ్యక్తిగత కారణాల వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పారు.

## కాజోల్ కోసమే సోనాక్షి వెనక్కి వెళ్ళిందా...




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కాజోల్ నటించిన సూపర్ నేచురల్ మూవీ 'మా' గత శుక్రవారం విడుదలైంది. ఓపెనింగ్స్ ఆశాజనకంగా ఉన్నా... సోమవారానికి ఈ సినిమా బాగా డ్రాప్ అయ్యిందని ట్రేడ్ వర్గాలు చెప్పాయి. చాలా కాలం తర్వాత కాజోల్ నటించిన హీరోయిన్ ఓరియంటెడ్ మూవీ కావడం, ఆమె ఈ జానర్ లో మొదటి సారి నటించడంతో సహజంగానే దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి. దానికి తగ్గట్టుగా ఓపెనింగ్స్ వచ్చిన... ఫలితం మాత్రం ఆశాజనకంగా లేకపోయింది. అయితే... కంగనా రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ మూవీ కంటే 'మా' బెటర్ గానే బాక్సాఫీస్ బరిలో పెర్ఫార్మ్ చేస్తోందని బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. అలానే జునైద్ ఖాన్ ఖుషీ కపూర్ నటించిన 'లవ్ యపా' మూవీ కంటే కూడా 'మా' ఎక్కువ కలెక్ట్ చేసిందని తెలిపాయి. మూవీ విడుదలైన జూన్ 27వ తేదీనే సోనాక్షి సిన్హా నటించిన సూపర్ నేచురల్ థ్రిల్లర్ మూవీ 'నికిత రాయ్' రిలీజ్ కావాల్సి ఉంది. కానీ చివరి నిమిషంలో ఈ సినిమా జులై 18కి వాయిదా పడింది. కాజోల్ అంటే తనకెంతో అభిమానమని, ఆమె చిత్రాలను చూస్తూ పెరిగానని, అనుకోకుండా తమ రెండు చిత్రాలు ఒకే రోజున విడుదల కావాల్సి వచ్చిందని అప్పటి వరకూ చెప్పిన సోనాక్షి సిన్హా...

## అల్లరి నరేశ్ ఆల్కహాల్




హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న అల్లరి నరేశ్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సీతార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. కాగా, అల్లరి నరేశ్ సరసన రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు చిత్రబృందం పేర్కొంది. %హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న అల్లరి నరేశ్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సీతార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

## లుంగీ కట్టు.. మాస్ లుక్

కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా జైన్స్ నాని తెరకెక్కిస్తోన్న చిత్రం 'కె-ర్యాంప్'. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బేనర్లపై రాజేశ్ దండా, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలసిన మేకోవర్‌లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్ గ్రౌండ్‌లో మందు బాటిల్స్‌తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ దీపావళికి విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది.



## స్ట్రీమింగ్ తేదీ వచ్చేసింది...




'ది రైల్వే మ్యాన్' వెబ్ సీరిస్ కు మంచి స్పందన లభించడంతో ఇప్పుడు యశ్ రాజ్ ఫిలిమ్స్ నైట్ ఫ్లిక్స్ భాగస్వామ్యంలో మరో వెబ్ సీరిస్ రూపుదిద్దుకుంది. అదే 'మండల మర్డర్స్'. వాణీ కపూర్ , సుర్వీన్ చావ్లా ప్రధాన పాత్రలు పోషించిన ఈ వెబ్ సీరిస్ ను గోపీపుత్రన్, మనన్ రావత్ డైరెక్ట్ చేశారు. వాణీ కపూర్, సుర్వీన్ చావ్లా ఇద్దరూ తెలుగు వారికి సుపరిచితులే. వాణీ కపూర్ హీరో నాని సరసన 'ఆహా కళ్యాణం'లో నటించగా, సుర్వీన్ చావ్లా తన కెరీర్ ప్రారంభంలో 'రాజు మహరాజు' చిత్రంలో హీరోయిన్ గా చేసింది. తాజాగా ఈ డార్క్ మిస్టరీ థ్రిల్లరీ స్ట్రీమింగ్ డేట్ ను ప్రకటించారు. జులై 25 నుండి ఈ వెబ్ సీరిస్ నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం కాబోతోంది %'మండల మర్డర్స్' వెబ్ సీరిస్ లో చరణ్ దాస్ పూర్ పట్టణంలో ఆచారాల పేరుతో జరిగే హత్యలు, వాటి వెనుక ఉన్న రహస్యాలు, చీకటి కోణాలకు సంబంధించిన సంఘటనలు ఉండబోతున్నాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఆ పట్టణం హత్యలతో అట్టుడికిపోతుంది.

